# రుచి

ఆకలి రుచి ఎరుగదు ! పుర్రెకోబుద్ధి... జిహ్వాకో రుచి... రుచి అంటే పచ్చళ్ల కంపెనీ పేరు కాదండీ! టి.వీ. ఛానల్లో వచ్చే వంటల కార్యక్రమం 'అభిరుచి' అంతకంటే కాదు.

రుచి అంటే... టేస్ట్ అన్నమాట! లోకోభిన్న రుచి... ఇదొక సామెత. ఈ ప్రవెర్బ్ అందరూ ఎరిగినదే!

జిహ్వాచాపల్యం ప్యూర్లీ పురుషులకే జాస్తి!. మగాడు వెరైటీ కోరుకుంటాడు!... తహతహలాడతాడు!... సాగినంతకాలం (సీక్రెట్‌గ) బాగానే వుంటుంది. జాపడ్డప్పుడే బాధంతా

'సరసం'... నవరసాల్లో ఒకటి! కానీ దీనికే ఎంతో ప్రాముఖ్యతుంది!. సరసానికి వయోలింగ బేధాలుండవు! అందరూ సరసానికి దాసులే! దీనికి అనుబంధాలతో సంబంధం వుండదు. అని రూలు!

ఎవరితోనైనా సరసమాడచ్చు(మాడు పగులగొట్టించుకోకుంటే)... తాళికట్టిన (కట్టని) పెళ్ళాంతో... మరదళ్లతో పక్కింటి యంగ్ అండ్ బ్యూటిఫుల్ ఆంటీతో (వప్పుకుంటేనే)... కన్యాశుల్కం నాటకంలో 'గిరీశం' చెప్పినట్టు... ఏ యంగ& విడోతోనైనా సరసమాడచ్చు! నో ఫియర్స్!. ఇలా ఇలా సరసమాడని మనిషే వుండడీ భువిలో!.

మనిషి నూతనత్వం... కొత్తరుచుల కోసం నిత్యం ఆరాటపడుతూంటాడు. సరసంలేని జీవితం... నీరసంగ... నిస్సారంగ... బీడు భూమిలాగ... బెడ్‌మీద మనిషిని ఉత్తేజపరుస్తుంది. ఉత్సాహాన్నిచ్చే టానిక్ ! అడ్డమైన ఆడదానితో సరసమాడచూస్తే! తిప్పలు తప్పవు. (చెప్పు దెబ్బలే...)

నామటుకు నేను సరసప్రియుడిని! పేరు సరసారావు. నా పేరులోనేవుంది సరసం! టెన్త్ చదివేరోజుల్లోనే గరల్‌ఫ్రెండ్స్ నన్నిష్టపడి చుట్టూ మూ గేవాళ్లు. లేడీ టీచర్లు (పెళ్లి అయినవారైనా సరే) నన్ను దగ్గరకు తీసుకుని ముద్దాడటం నాకిప్పటికీ గుర్తే! సరసానికి నేనెప్పుడూ 'సైయ్యే' ! జోకులేస్తూ గాల్స్‌ను ఏడిపిస్తూ... ఆటలు

పట్టిస్తూ... వారికి దగ్గరై ముద్దు పెట్టుకునేవాడిని! నన్నూ ముద్దాడటం కద్దు! తెలిసీ తెలియని వయసులో అదే సరసమని మురిసేవాడిని. గర్వంగా నేనో హీరో అయినట్టు ఓ ఫీలింగు!

అక్కడ్నుంచి కాలేసీకి జంపయ్యాక... ఇంకేముంది?! నా చుట్టూ సీతాకోకచిలుకలే! కోఎడ్యుకేషన్ అవటం వల్ల సందడే సందడి!... పండగే... పండగ!

అమ్మాయిలతో సరసమాడాలంటే కరుసవుద్ది!... డబ్బుకు వెనకాడితే... బ్యాక్‌బెంచెస్ స్టూడెంటే! ఒలంపిక్స్‌లో రన్నర్‌లా వున్నవాడికే ఛాన్స్‌లు!

కనున్నగీటి ఒకడు... పిగ్రిల్లి మరొకడు.... 'డాషి'చ్చి కొందరు... సనీమాలకు... పబ్బులకు వెంటేసుకుపోయి తాగించి తినిపించి (నేటి ఫాషన్ కదా...?!) దూల తీర్చుకుంటూంటారు. ఇదీ ఒక రకమైన హైక్లాస్ సరసమే!

కౌగిలింతల.. కిస్సుల చాన్స్ అందరికీ లభించదు. అదృష్టవంతులు కొందరికే దక్కు! పరికోళ్లకిలాంటివి అందని ద్రాక్షే!. పూర్వజన్మ శుకృతంవున్న వారికో... అదృష్టవంతులకు అలాంటి రొమేంటిక్ ఛాన్స్ లొస్తూంటయ్ (సినీమా ఛాన్స్‌లాగ).

లవ్‌గేమ్ ఆకర్షణకు ఆడ-మగ తేడా వుండదు. అందరు క్రీడాకారులే!... చతురలే!... చమత్కారులే! పండితే 'హేపీసు' లేకున్న... 'వీపింగ్స్'! అదన్నమాట రహస్యం.

కొందరు... ఏకపత్నీవ్రతులుంటారు. వాళ్లు బైట సరసానికి దూరం! ఇష్టపడరు. వీరిని తల్చుకోని వారు లక్కీఫెలోస్! మగాడన్నాక తొంభైశాతం మడికట్టుక్కూచోరు. నేను మాత్రం ఛాన్స్‌లు వదులుకోను. నాకోసం ట్రైచేసే అడ్డమైన వారివలలో పడను. ఆడపదార్థం నాకంట్లో నలుసులాపడితే మాత్రం వదలను!

మన్మథబాణం లాంటి నా కంటిచూపుకి ఎంతటివారైనా ఐస్‌కుక్కలా కరగాల్సిందే!. మాటల మాంత్రికుడ్ని కదా?

నా బుట్టలోపడితే కుక్కపిల్లలా నావెంట తిరగాల్సిందే!. సరసమనే పదార్థం (సారీచర్య) లోవుంటే హేపీసే!. లేకపోతే విరసంగా మారే ప్రమాదముంది. అప్పుడు బతుకు బందరుబస్టాండోఓ... కొంపకొల్లేరో కాకమానదు.

నామటుక్కు నాకు నలుగురు మరదళ్లు!. మామగారికి ఐదుగురూ ఆడపిల్లలే!

నేనే ఇంటికి పెద్ద అల్లుడిని!. వాళ్లింటికి నేనే బిగ్‌షాట్‌ని!

అప్పుడైనా... ఇప్పుడైనా ఎప్పుడైనా గౌరవమర్యాదలకు లోటుండదు. పెద్ద. అల్లుడినైనందుకు ఆ ఇంట్లో నాకు పెద్దపీట.

పెళ్లిచూపులనాడే నాక్కాబోయే మరదళ్లందరివైపు ఓ 'లుక్కి'చ్చాను. కాబోయే పెళ్లాం కంటే మరదళ్లే బావున్నారన్పించింది. ఇంకేముంది మరదళ్లు ఫ్లాటై... అంతలోనే తెప్పరిల్లుకుని బావగారూ(అదే కాబోయే)... దిక్కులు అక్క ముఖారవిందాన్ని వీక్షించండి.. అనే భావన పుట్టిపడేట్టు చూపులతో మరదళ్లు రెస్పాండైనారు.

అమ్మో!.. మరదళ్లు ఐస్క్యాండీలనుకుని పొరబడ్డాను సుమా!.. బదులివ్వటంలో దిట్టలే అన్పించింది.

పెళ్లిపీటల మీదవుంగానే... మరదళ్లకేసి ఆబగా చూచి లొట్టలేయకండి.! వాళు కంత్రీలు.. మీ భరతం పడతారు... అప్పుడు నేను నిస్సహాయరాలను... అలావంగి ఎంతసేపని వుటారు?.. నడుము నొప్పెడుతుంది... త్వరగా నా మెళ్లో మూడుముళ్లూ వేసేయండి... ఓ పనైపోతుంది... నా చెవిలో పురోహితునికి సైతం విన్పించనంత మెల్లగ హెచ్చరించింది పెళ్లికుమార్తె. (సోకాల్డ్ కాబోయే భార్య!)

వామ్మో! శ్రీమతికి మైండ్ రీడింగ్ కూడా వచ్చునే... నా ఆలోచనలు పోలీస్ డాగ్‌లా వసనపట్టేసింది. ముందు దీన్ని లైన్లోపెట్టి... తర్వాత మరదళ్ల భరతం పట్టాలి... వాళ్లను సరసంలో ముంచెయ్యాలి.... అనుకున్నాను మనసులోనే!

నా వైఫ్ టెన్త్ ఫెయిల్డ్! ఇంత తలివైంది ఎందుకు డింకీ కొట్టి చదువు మానేసిందో అర్థంకాలేదు. లవ్ ఎఫేర్లో గానీ ఫెయిలైందా ఏమిటి ఖర్మ! ఆ విషయం చెప్పకుండా నన్ను కట్నమిచ్చి వలలో మామ మహాశయుడు వేసుకోలేదు కదాని? డౌటుపడ్డాను.

మరదళ్లు నలుగురిలో ఇద్దరు డిగ్రీహోల్డర్స్... మిగతా ఇద్దరూ బి.టెక్‌లు! - బీటెక్కుల మరదళ్లిద్దరికీ టెక్కు ఎక్కువ మాటకుమాట బదుల్విగల దిట్టలు!... వెటకారాలు... బడుల్ మీనింగ్ డైలాగులు... అమ్మో వీరిద్దరితో కాస్తంత కేర్‌ఫుల్‌గ వుండకపోతే ప్రమాదమే అన్పించింది.

అల్లుడంటే... గిల్లుడేనని ఎవ్వరూ వూహించివుండరు. చిలక్కొట్టుడు వ్యవహారం శృతిమించకుండా చూచుకుంటేనే వంటికి మంచిది.

ఒక మరదలుతో తల అంటించుకోవాలి... మరొకరితో నలుగుపెట్టించుకోవాలి... ఇంకొకరితో నెత్తిన కుంకుడుపులుసు పోయించుకోవాలి... నాలుగోదానితో వీపు వళు రుద్దించుకోగలిగే వాళ్లతో నా సరసం సంపూర్ణమౌతుందనే ఆలోచన్లో మునిగిపోయాను.

పెళ్లైన కొత్తల్లో అయితేనే... ఇలాంటి సరదాలు... సరసాలు తీరతయ్!. బావ కేరక్టర్ పాతబడ్డకొద్దీ ఛాన్స్‌లు దూరమౌతుంటాయ్ .

నలుగురు మరదళ్లూ... ఏదో రూపంలో నన్ను ఆటపట్టించటం... నా శ్రీమతి వైదేహి పసిగట్టింది. అయినా పెద్దగ పట్టించుకోకపోవటంతో నా ట్రయల్స్‌లో నేనున్నాను.

మరదళ్లకు తెలుగు సినీమా... టి.వి. సీరియల్స్ పరిజ్ఞానం ఎక్కువే!. వాళ్ల మాటల్లో వెటకారం ధ్వనించటం పసికట్టి... వాళ్ల ఆట కట్టించి నా దారికి తెచ్చుకోవాలనుకున్నాను.

పెద్ద మరదలు కాఫీ కప్పుతెచ్చి నాకు అందించబోయింది దాన్నందుకుని 'ఇదిగో మరదలా... నా బుర్రవేడెక్కిపోయింది గానీ... కాస్త వంటాముదం తెచ్చితలంటు' అని అనటం రెండవ తలుపు చాటు నుండి విన్నదో ఏమో రెండవ మరదలు ప్రత్యక్షమై 'మా పెద్దక్క మీ మాడు అంటుందులే బావా. అదైతే మిమ్మల్ని ఆడించేయగలదు. మేం చిన్నవాళ్లంగదా... మాకు అనుభవంలేదు... అక్కడే తర్ఫీదివ్వండి...' అంటూ చురకోసింది.

శ్రీమతి చేతులే రఫ్ఫా... లేక చేతలు కూడా స్ట్రాంగేనా? గొణిగాను.

ఇంతలో ఇద్దరు మరదళ్లూ ఏం కూడపలుక్కున్నారో ఏమో 'బావగారూ... నేను కుండుపులుసు పోస్తా... చెల్లేమో మీ తల రుద్దుతుంది... ఏం?-'

రుద్దుతుందా... వీపుమీద పిడిగుద్దులు గుద్దుతుందా? పులుసు పేరుతో నన్నేడిపించాలని టమోటా పళ్లరసం నెత్తిన దిమ్మరించదుకదా? వీళ్లా సామాన్యులు కాదు. రాణిరుద్రమదేవి... భద్రకాళి అంశలో పుట్టారాన్పించింది. వాళ్లమాటలకు తలూపి యస్సనేటందుకు ధైర్యం చాల్లేదు.

'మరదళ్లూ... మీకెందుకులే శ్రమ షాంపూతో హెడ్‌బాత్ చేస్తాన్లే... మీరు వెళ్లండి..' అనటంతో ఇద్దరూ ఎగ్జిట్ అయినారు.

మరో అయిదునిముషాల్లో నెంబర్ త్రీ అండ్ ఫోర్ చేతిలో కాఫీ కప్పులతో ప్రత్యక్షమౌటం చూచి బిత్తరపోయాను.

'మళ్లీ కాఫీనా?... ఇద్దరూ నాకోసమేనా తెచ్చింది?- నాదేమైనా కడుపా? కంభం చెరువా?-'

'మర్యాదలకు లోపం రాకూడదు కదా? అనుక్షణం మిమ్ములను ఓ కంట కనిపెడతూ సపర్యలు చేయాలి కదా! అందులోను కొత్త అల్లుడైపోతిరి...' ముక్తకంఠంతో మాట్లాడారిద్దరూ.

'మీరేపనైనా కలిసే చేస్తారా?-' విస్తుపోతూ అడిగాను.

'ఓ...! మేమిద్దరం ఒకేపార్టీ! ఇద్దరం ఏకమై చేస్తాం... కిలకిలా నవ్వారు.

'ఇద్దరూ ఒకే మొగుడ్ని కట్టుకుంటారా ఏం ఖర్మ?- చురకేశాను.

'తప్పేంటి బావగారూ? ద్రౌపదికి ఐదుగురు భర్తలుండగాలేనిది... మాఇరువురుకీ ఒక్క మెగుడు వుండటంలో ఆశ్చర్యమేముందీ?-'

వామ్మో.. వోరినాయనో... వీళ్లు ఆడపిల్లలు కాదు. ఆడరాక్షసులు అన్పించింది. ఈ వీరనారీమణులతో సరసమాడటమా?... నా ట్రిక్స్ ఫలించేలా లేవన్పించింది.

X X X

'బావా!... నేను రంభను!.. అక్కయ్య వైదేహిని కాను... వెనకనుంచి వాటేసుకోవటంతో మరదలు లబలబ మొత్తుకుంది.

'సారీమరదలా!... వెనుకనుండి చూస్తే నువ్వు... వైదేహి... ముమ్మూర్తులా ఒకలాగవుంటారు... పొరపాటుపడ్డాను... బిగికౌగిలి వదిలేసి తప్పుచేసిన వాడిలా నటించి నాలుక్కర్చుకున్నాను.

భార్యతో సరసం చప్పగ రసం పీల్చి వదిలేసిన చెరకుపిప్పిలావుంటుంది. మరదలితో సరసాన్నిహిత్యం హాట్‌హాట్ మిర్చిబజ్జీలా వుంటుందన్పించింది.

'ఇద్దరం ఒకేలా వుండటం ప్రమాదంగానే వుంది...' గొణిగింది వినపడీవినపడనట్టు.

'అవునవును... ఏదో ఒక రోజున పెద్ద తప్పేదో జరగచ్చు!... అప్పుడు కొపంలంటుకుంటయ్...' నేనూ నసిగాను.

'అదేంటి అట్లా అంటావ్ బావా?-'

'మరేంలేదు. ఇంట్లో కరెంట్ లేనప్పుడు... మనకు రాత్రి పగలు తేడాలేకుండా

పవర్‌కట్ అవుతూంటుంది కదా.. చీకట్లో నన్ను భోజనానికి రమ్మని చెప్పటాకికి నా బెడ్‌రూమ్‌లోకొస్తే... మీ అక్క అనుకుని తొందరపడ్డానే అనుకో...'

'చాలు చాలు!... ఇంకా చెప్పక్కర్లేదు. నాకు సీను అర్థమైంది!... బావా నీకు వళ్లంతా చతురే... సరసాన్ని వైదేహి అక్క పక్కనుండగ పోషించండి...' వెనుదిరిగి తుర్రుమంది రంభ.

'ఆ!... ఏంటీ?... మరదళ్లతో మీ సరసం సజావున సాగుతున్నట్టుంది...' అంటూ పాలగ్లాసుతో ఎంటరై అంది వైదేహి.

'నేనా? సరసాలా... నువ్వు పొరపడుతున్నావ్ డియర్. నాముందు నునవ్వు.. పంచభక్ష్య పరమాన్నంతో కూడిన భోజనం వుంచి... నాకేది కావాలని అడిగితే నిన్నే కోరుకుంటాను.' ఠక్కున రిప్లై ఇచ్చి రెండో ప్రశ్నకు తావివ్వకుండా అమాంతం వైదేహిని ద్గరకు తీసుకుని కౌగిలించుకుని పసిపిల్లలను ముద్దాడినట్టు దాన్ని వూపిరి సలుపుకోనివ్వలేదు.

X X X

అత్తగారింట్లో కరెంట్ వున్నా 'గీజరు' సదుపాయం లేకపోవటాన... దొడ్లో బాదం చెట్టు దగ్గరున్న కట్టెల పొయ్యి మీద రాగికాగుతో నీళ్లు కాచి వాడటం అలవాటు.

బాత్‌రూమ్ తూర్పున వుంటే... నీళ్ల పొయ్యి పడమర దిక్కున!.

నీళ్లు పాళాలు చేసిపెట్టి వైదేహి వెళ్లిపోతూ నన్ను... శోభనం గదిలోకి కొత్త పెళ్లికూతురిని నెట్టినట్లు... బాత్‌రూమ్‌లోకి తోసేసింది.

వళ్లు రుద్దుకుని నాలగైదు మగ్గుల నీళ్లు వంటిమీద పోసుకోగానే నీళ్లు అడుగంటటంతో 'వాటర్ అయిపోయింది... ఇంకో బకెట్ కావాలి...' పెద్దగ కేకేశాను.

చేతిలో నీళ్లబకెట్‌తో మూడో మరదలు బాత్‌రూమ్‌లోకి ఎంటరవటం గమనించి సబ్బుతో ముఖం రుద్దుకుంటున్నట్టు నటిస్తూ... లోనికొచ్చిన మరదలుని 'అమ్మదొంగ ఇంత లేటుగానా రావటం...' అంటూ తడివంటితో కౌగిలించుకోవటంతో మరదలు కంగారుపడి... విదిలించుకుని దూరంగ జరిగి 'నేను వైదేహిఅక్కను కాదు బావా... సౌమ్యను...' కంగారుపడిపోతూ అన్నది.

'సారీ మరదలా?- అయినా నువ్వెందుకొచ్చావ్? తప్పుకదూ! మీ అక్క... అదే వైదేహి ఎక్కడేడ్చింది?!... కోపం అభినయించాను.

'అమ్మ... పెద్దక్క... మేడమీద వడియాలు పెడుతున్నారు. అందుకే నీ కేక విని నే తీసుకొచ్చాను వేన్నీళ్లు... అయినా నీకిదేం అలవాటు... బాత్‌రూమ్‌లో కెవరువచ్చిందీ తెల్సుకోకుండా నే వాటేసుకోవటమేనా...' చిర్రుబుర్రులాడింది.

'బాత్‌రూమ్‌లోకి పెళ్లాం కాకపోతే వేరెవరైనా వస్తారనుకుంటానా?... పైగా ముఖంనిండా సబ్బు నురగ వుండటంతో గమనించలేదు... సారీ సౌమ్యా... ఏమీ అనుకోకు...' అని జస్టిఫికేషన్‌తో ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వటంతో కోపగించుకొని చిందులేస్తూ నిష్క్రమించింది.

స్నానం ముగించి... టవల్‌తో వళ్లు తుడుచుకుంటూ ఓక్కోసారి ఒక్కో విధమైన రుచి (టేస్ట్) 'త్రిల్లింగ్'గ వున్నందుకు మురిసిపోయాడు.

--- సమాప్తం ---